## క్లుప్తంగా

### భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ముక్తిరామలింగే శ్వరస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి భక్తిశ్రద్ధ లతో కుంకుమార్చన నిర్వహించారు. వేకువజా మున సైకత లింగానికి, రాజరాజేశ్వరిదేవికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం గంగారాజరాజేశ్వరి సమేత ముక్తి రామలింగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు లలిత సహస్రనామార్చన, కుంకుమార్చన, దళ హార తుల కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కర్ణాటక గోకర్ణం హలదీ పూర్ గోపీఠాధిపతి శ్రీవామనాశ్రమ మహా స్వామిజీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్ర మంలో ఈఓ శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక



విద్యార్థినికి స్వీట్లు తినిపిస్తున్న ఎకనామిక్స్ పీజీటీ వీణామాధురి

కలసపాడు : మండలంలోని పుల్లారెడ్డిపల్లె గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జయరాం కుమార్తె వీరదాసరిమైత్రి అనే ఇం టర్ విద్యార్థిని రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైం ది. మండలంలోని పెండ్లిమర్రి వద్ద కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం హెచ్ఈసీ చదువుతున్న విద్యార్థినీ మైత్రి ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 897 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎం పికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డిజ్యోతి తెలి పారు. రెడ్డిజ్యోతి ఆదేశాల మేరకు ఆదివారం ఎకనామిక్స్ పీజీటీ వీణామాధురి పుల్లారెడ్డిప ల్లెలోని విద్యార్థిని ఇంటి వద్దకు వెళ్లి కళాశాల తరపున అభినందనలు తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించడానికి తోడ్పాటు చేసిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు విద్యార్థినీ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

### స్విమ్మింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్విమ్మింగ్ నేర్చుకో వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియే షన్ ఫౌండర్ సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఇటీవలి కాలంలో చాలా మంది చిన్నా రులు, విద్యార్థులు, యువత ఈత రాక పలు నదుల్లో, కాలువల్లో దిగి చనిపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని సూచిం చారు. పెన్నానదీ తీరంలోని ఎగ్జిక్యూటివ్ హెల్త్‌క్లబ్‌లో ఈ నెల 24 నుంచి మే 27వ తేదీ వరకు ఏపీ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రోజూ ఉదయం 8 గంటల నుంచి 9 గం టల వరకు స్విమ్మింగ్‌లో శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా సెక్రటరీ జింకా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం

మైదుకూరు : మండలంలోని అన్నలూరు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఎం.శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మైదు కూరు ఎస్ఎల్ఆర్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ రామ అనిల్‌కుమార్‌రెడ్డి ఉచితంగా వైద్య సేవలను అందించారు. అన్నలూరు, పరిసర గ్రామాలకు చెందిన 100 మందికి పైగా రోగులను ఆయన పరీక్షించి వైద్యం అందించారు. పలువురిని ప్రత్యేక చికిత్స కోసం రెఫర్ చేశారు.

### నూతన కమిటీ ఎన్నిక



జెండాను ఆవిష్కరిస్తున్న నూతన కమిటీ

ఖాజీపేట : ఖాజీపేట ఎలక్ట్రికల్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తపల్లె ఇబ్బాల్, ఉపాధ్యక్షు లుగా పల్లోలి జయరాంరెడ్డి, కొప్పుల రాజ సుధాకర్, జనరల్ సెక్రటరీగా పెద్ద పూత హిమాంవల్లి, జాయింట్ సెక్రటరీగా మహ మ్మద్ రియాజ్, ట్రెజరర్‌గా అప్సర్ బాషాను ఎన్నుకున్నారు. వీరితో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఎలక్ట్రికల్ యూనియన్ జెండాను నూతన కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

### నివాళి

కాశినాయన : మండలంలోని మిద్దెల గ్రామా నికి చెందిన అంబవరంచెన్నారెడ్డి ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మె ల్సీ డీసీగోవిందరెడ్డి గ్రామానికి వెళ్లి చెన్నారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. చెన్నారెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లా డారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి డి.ఆదిత్యరెడ్డి, నియోజక వర్గ బూత్‌కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## పుష్ప సోయగం





బద్వేలు అర్బన్ : పచ్చదనం ప్రకృతి ప్రేమికులను పులకరింపజేస్తే.. విభిన్న రకాల పుష్పాలు మనసును పరవశింపజేస్తున్నాయి. పచ్చని ఆకులపై పురి విప్పిన నెమలిలా ఆ పుష్పాలు నాట్యం చేస్తున్నట్లుగా కనిపిస్తున్నాయి. బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డు, మైదుకూరు రోడ్డు, సిద్దవటం రోడ్డు, పోరుమామిళ్ల రోడ్డులో డివైడర్లపై గత వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బద్వేలుకు చెందిన అప్పటి కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్ డివైడర్ల ఏర్పాటు, సెంట్రల్ లైటిం గ్‌కు రూ.1.85 కోట్లు కుడా నిధులు మంజూరు చేయించారు. ఇం దులో రూ.85 లక్షలతో ఆయా రహదారులలో డివైడర్లను ఏర్పాటు చేసి వాటి మధ్యలో సర్వాంగ సుందరంగా పూలమొక్కలు నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలకు పుష్పాలు విరబూసి పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

## 17న ఆలయ భూముల వేలం

రాజుపాళెం : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాలలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలిం గేశ్వరస్వాముల ఆలయాలకు సంబంధించిన భూములను 17న గురువారం ఉదయం 10 గం టలకు వేలం వేయనున్నట్లు ఆలయ ఈఓ కేవీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే ప్రతి పాటాదారుడు రూ.5 వేలు ధరవత్తు చెల్లిం చాలని, ఈ పాటలో భూములు దక్కించుకున్న పాటాదారుడు మూడు సంవత్సరాల పాటు హక్కు కలిగి ఉంటుందన్నారు. రాజోలి, వెల్లాల, మేడి దిన్నె, ఎస్.ఉప్పలపాడు గ్రామాల్లో భూములు కలిగి ఉన్నాయని చెప్పారు. మొత్తం 90.87 ఎక రాలు వేలం వేస్తున్నామన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు భక్తులు సమర్పించిన వస్తువులను వేలం వేస్తున్నట్లు ఈఓ తెలిపారు. ఇం దులో పాల్గొనే వారంతా రూ.1,000 డిపాజిట్ చెల్లించాలన్నారు. ఈ వేలంపాటల్లో రైతులు, భక్తులు పాల్గొనాలని ఈఓ కోరారు.

# పిప్పిప్పీ.. డుండుండుం!

పెళ్లంటే పందిళ్లు.. సందళ్లు.. తప్పట్లు.. తాళాలు.. తలంబ్రాలు.. మూడే ముళ్లు.. మొత్తం కలిసీ నూరేళ్లు అంటూ మనసు కవి ఆత్రేయ రాసిన ఈ పాట గుర్తుందా..! ప్రతి ఒక్కరి జీవితంలో పెళ్లి అనేది ఒక ముఖ్య మైన, మహోన్నతమైన ఘట్టం. నూతన వధూ వరులు నూరేళ్లు కలిసి జీవించాలంటే ముహూర్త బలం ఉండాలి. అందుకే మంచి ముహూర్తం కోసం ఎదురు చూస్తుంటారు. ఇలాంటి వారికి ఈ నెలలో సుముహూర్తాలు వచ్చేశాయి.



- ఏప్రిల్ నెలలో బలమైన ముహూర్తాలు
- నేటి నుంచి 30 వరకు పెళ్లిళ్ల సీజన్
- వివాహాలతో కళకళలాడనున్న మండపాలు

అట్లూరు: పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే సాధారణంగా ఒక నెలలో ఒకటి, రెండూ, మూడూ లేదా నాలు గైదు ముహూర్తాలు ఉంటాయి. కానీ ఏప్రిల్ నెలలో వచ్చినన్ని ముహూర్తాలు గతంలో ఎప్పుడూ రాలేదు. ఏప్రిల్ నెలలో ఏకంగా 9 పెళ్లి ముహూ ర్తాలు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు. ఒకే నెలలో ఇన్ని మంచి రోజులు ఉండడం చాలా అరుదు. ఏప్రిల్ 1 నుంచి 13 వరకు మూఢాలు. ఈ సమయంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహిం చరు. ఆ తర్వాత 9 ముహూర్తాలు ఉన్నాయి. ఏప్రిల్ 14, 16, 18, 19, 20, 21, 25, 29, 30 తేదీల్లో ముహూర్తాలు ఉండటంతో వేలాది వివాహాలు జర గనున్నాయి. ఏప్రిల్ నెలలో 13వ తేదీ నాటికి మూఢాలు వెళ్లిపోతాయి. సూర్యుడు కుంభం నుంచి మీన రాశిలోకి ప్రవేశిస్తున్నాడు. అంటే ఏప్రిల్ నెలలో 13 తేదీ వరకు అంటే దాదాపు సగం రోజులు పెళ్లి ముహూర్తాలు లేవు. కానీ ఆ తర్వాత మరో సగం రోజుల్లో అంటే కేవలం 16 రోజుల్లో 9 ముహూర్తాలు ఉన్నాయి.

### ఏప్రిల్ నెల ప్రత్యేకం

ఏప్రిల్ నెల మొత్తం తొమ్మిది ముహూర్తాలు ఉన్నాయి. ఇంత ఎక్కువగా పెళ్లి ముహూర్తాలు చాలా అరుదుగా వస్తుంటాయి. సాధారణంగా పెళ్లి ముహూర్తం కుదరాలంటే చాలా అంశాలను పరిశీ లించాలి. జాతకాలు గ్రహస్థితి, తారాబలం, వధూ వరుల గణన, రాశిఫలం పొంతన, ఇలా ఎన్నో అం శాలు కలిస్తేనే ఒక మంచి పెళ్లి ముహూర్తం సెట్ అవుతుంది. మీ ఇంట్లో పెళ్లి వేడుక చేయాలను కుం టే ఏప్రిల్ నెలలో మంచి ముహూర్తం కుదురుతుం ది. ఈ ముహూర్తాల్లో ఏదో ఒకటి కచ్చితంగా సెట్ అవుతుందని పండితులు చెబుతున్నారు. మార్చి 30వ తేదీన ఉగాది కావున అప్పటి నుంచి విశ్వా వసు నామ సంవత్సరం ప్రారంభమవుతుంది. విశ్వావసు నామ సంవత్సరం చైత్రమాసం, బహుళ పక్షం పాడ్యమి తిథి నుంచి మంచి ముహూర్తాలు ప్రారంభమవుతున్నాయి. వారి జాతక రిత్యా ఏఏ నక్షత్రానికి మంచి ముహూర్తం ఉందో తెలుసుకుని ముహూర్తాలు నిర్ణయించు కోవచ్చని పండితులు పేర్కొంటున్నారు.

### మంచి తరుణం



పెళ్లిళ్లు చేసుకునేందుకు విశ్వావసు నామ సం వత్సరం ఏప్రిల్ నెలలో మంచి ముహూర్తాలు ఉన్నాయి. వారి వారి జాతకాల రిత్యా సరిపడా ముహూర్తాలు పెట్టుకోవచ్చు. పెళ్లి ముహూర్తాల కోసం ఎదురు చూస్తున్న వారికి ఇది మంచి తరుణం.

– ఉద్యా లక్ష్మీనరసయ్య శర్మ, కమలకూరు, అట్లూరు మండలం

## 'బండినరవ' ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లాలి

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల: బండినరవ ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆకాంక్షిం చారు. ఆదివారం పోరుమామిళ్ల సమీపంలో టేకూ రుపేట రహదారిలో బండినరవ వద్ద శ్రీ నందీశ్వ రస్వామి ఆలయం, 108 శివలింగాల ఏర్పాటుకు ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ హైందవ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఇక్కడ ఓ పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. అందుకు విరజానం దస్వామి లాంటి వారి సలహాలు, సూచనలు తీసు కోవాలన్నారు. ఆలయాల సముదాయానికి ఎండో మెంట్ శాఖ ద్వారా 13 ఎకరాలు కేటాయించడం జరిగిందని, అందులో 5 ఎకరాల్లో ఆలయాల నిర్మాణం, మిగతా భూమిలో కమర్షియల్ కాంప్లెక్స్ తదితర నిర్మాణాలు జరిగితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా బూతు కన్వీ నర్ల సమన్వయకర్త రమణారెడ్డి ఆలయ నిర్మాణా నికి రూ. 25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రామగోవింద రెడ్డి, బి. మఠం ఎంపీపీ వీరానారాయణరెడ్డి, బద్వేలు మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జునరెడ్డి, యువ నేత ఆదిత్యారెడ్డి, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు గురివిరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు తొలగించే వరకు పోరాడుతాం



మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్ యాదవ్

ప్రొద్దుటూరు : ప్రభుత్వ స్థలంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అక్రమంగా నిర్మించిన కాం ప్లెక్స్‌ను తొలగించే వరకు పోరాడుతామని ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ తెలిపారు. స్థానిక వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శివచంద్రారెడ్డి మాత్రం తనది ప్రైవేటు స్థలమని తహసీల్దార్ సర్టిఫై చేసినట్లు చెబుతున్నారన్నారు. నిజంగా ఆయనది సొంత స్థలం అయితే ఆధారాలు చూపాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాదరెడ్డి శనివారం రోడ్డు విస్తరణ పనులను పరి శీలించి మాట్లాడారని తెలిపారు. ఇందుకు స్పందిం చిన శివచంద్రారెడ్డి నేరుగా సమాధానం ఇవ్వకుం డా డొంకతిరుగుడుగా మాట్లాడారని తెలిపారు. కొత్తపల్లె గ్రామ పంచాయతీలో ఇల్లు కట్టాలన్నా, ప్లాన్ అప్రూవల్ ఇవ్వాలన్నా, ఇంటి పన్ను వేయాలన్నా ఏ పనికి అయినా సర్పంచ్‌కు మామూళ్లు ముట్టచెప్పాల్సిందేనన్నారు. రాచమల్లు శివప్రసాదరెడ్డిపై గత ఐదేళ్లు చేసిన విమర్శలే ఇప్ప టికీ చేస్తున్నారని అన్నారు. ఆయన అవినీతి, అక్ర మాలకు పాల్పడి ఉంటే మీ ప్రభుత్వంలో రుజువు చేసి చూపించాలని కోరారు. నాయకులు గోటూరు వెంకటేష్, జంగమయ్య పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు



ఫుట్‌పెట్రోలింగ్ నిర్వహిస్తున్న అర్బన్ సీఐ, ఎస్ఐ

బద్వేలు అర్బన్ : పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ తోపుడుబండ్లు, ద్విచక్ర వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని అర్బన్ సీఐ ఎం.రాజగోపాల్ హెచ్చరిం చారు. ఆదివారం పట్టణంలో ఫుట్‌పెట్రోలింగ్ నిర్వ హించి వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలు, చోరీల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సిద్దవటం రోడ్డు, మైదుకూరు రోడ్డు, నెల్లూరు రోడ్డులలో గల వ్యాపారస్తులు తమ దుకాణాలకు వచ్చే ప్రజలకు నిబంధనలపై అవగాహన కల్పించి వాహనాలు రోడ్లపై ఉంచకుండా చర్యలు తీసుకో వాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుం డా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే చోరీల నియంత్రణలో భాగంగా స్వర్ణదుకాణ యజమా నులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు, కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవం.. జ్యోతి ఉత్సవం



జ్యోతి ఉత్సవాలలో భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలపరిధి కామనూ రులోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో జ్యోతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధ రాత్రి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం ఉదయం వరకు కొనసాగాయి. భక్తులు జ్యోతిని తలపై ఉంచుకుని మంగళవాయిద్యాలకు లయబ ద్ధంగా నృత్యం చేస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో స్మరించారు. అమ్మలగన్న అమ్మ శ్రీ చౌడేశ్వరి మాత అందరికి శుభాలు కలిగించమని వేడుకున్నారు. జ్యోతి ఆరకుండా నెయ్యి వేస్తూ గ్రామోత్సవం నిర్వ హించారు. దారి వెంబడి భక్తులు కొబ్బరికాయలు కొట్టి మంగళహారతులు ఇచ్చారు. తొగటవీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్య నారాయణ, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, పెద్ది రామకృష్ణారెడ్డి, చలమయ్య, నాగరాజు, లక్ష్మీనారాయణ, సుబ్బన్న, చౌడం సుబ్బరాయుడు, రామాంజనేయులు, చౌడం రవి పాల్గొన్నారు.

## ఆదిత్యరెడ్డికి ఘన సత్కారం

బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి తనయుడు దేవసాని ఆదిత్యరెడ్డిని ఆదివారం మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు మున్సిపాలిటీ నాయకులు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పుత్తా శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు, ఏరియా కన్వీనర్ చెన్నకృష్ణారెడ్డి, ఆయా వార్డుల నాయకులు చెన్నయ్య, ఓబులేసు, కృష్ణ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా దేవసాని ఆదిత్యారెడ్డిని నియ మించిన సందర్భంగా ఆదివారం పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానిం చారు. జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారా యణరెడ్డి, ఎంపీటీసీ మహబూబ్‌పీరా, ఉపసర్పం చ్ నాగేంద్రప్రసాద్, సాయి నారాయణరెడ్డి, సురేష్, శ్రీనివాసరెడ్డి, బాలుడు పాల్గొన్నారు.



ఆదిత్యరెడ్డిని సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకులు


## ప్రతిభావంతులకు పట్టం



చారల పిల్లి పుస్తకాన్ని పరిచయం చేస్తున్న సాహితీవేత్తలు

ప్రొద్దుటూరు : స్థానిక పుట్టపర్తి నారాయణాచా ర్యుల శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదువుల సాహిత్య కళావేదిక, బాల సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ వేంపల్లి షరీఫ్ రచించిన 'చారల పిల్లి' పుస్తక పరిచయం, నాట రం గానికి సేవలందిస్తున్న ఆచార్య మూల మల్లికార్జు నరెడ్డి, కొత్తపల్లి శీను, కంభం పాములేటిలకు నట భూషణ పురస్కారాలను ప్రదానం చేశారు. గద్వాల సోమన్న రచించిన 'పూల సజ్జ' పుస్తకాన్ని ఆవి ష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన బాల సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు డీకే చదువుల బాబు మాట్లాడుతూ ఏ రంగంలోనైనా తన జీవితాన్నంత ధారబోసి అహోరాత్రులు శ్రమిం చి ప్రతిభను చాటుతున్న వారికి తగిన విధంగా గుర్తింపు లభించినప్పుడే శ్రమ చరితార్థం అవుతుం దన్నారు. ప్రముఖ రచయిత దాదా హయాత్ మాట్లాడుతూ వర్తమాన రాజకీయాలపై వేంపల్లె షరీఫ్ సమాజంలో హింసకు పెరుగుతున్న ఆదరణ గురించి తన కథల్లో మాట్లాడారని, నిజంగానే ఇది ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. షరీఫ్ తనకు నిత్య జీవితంలో ఎదురయ్యే పాత్రలనే ఉదాహరణగా తీసుకుని వాటితోనే చాలా సున్ని తమైన అంశాలను చర్చకు పెట్టారన్నారు. కవి ఏసీ దస్తగిరి మాట్లాడుతూ నాటక రంగంలోని నిష్ణాతు లైన వారికి నట భూషణ బిరుదు ప్రదానం చేసిన డీకే చదువుల బాబును అభినందించారు. ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె శీను, కంభం పాములేటిలను నటభూషణ బిరుదుతో, పుస్తక రచ యితలు వేంపల్లె షరీఫ్, గద్వాల సోమన్నలను ఘనంగా సత్కరించారు. కవి సురేష్, సాహితీ వేత్త జింకా సుబ్రహ్మణ్యం, డాక్టర్ తవ్వా వెంకటయ్య, వంశీ, పాములేటి, మహమ్మద్ బాషా పాల్గొన్నారు.

## కనుల పండువగా గంగమ్మ జాతర



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

చాపాడు: మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామం లో ఆదివారం గంగమ్మ తల్లి జాతరను కనుల పం డువగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఏడాది పొడవునా సకాలంలో మంచి వర్షాలు కురిపించి పాడి పంటలతో గ్రామం తులతూగాలని కోరుతూ ప్రజలు పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకూ మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి గంగమ్మ తల్లి దేవర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట్‌రెడ్డి, రామచం ద్రయ్య, ఉమామహేశ్వర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, శాంతురాజు, గండురాజు, బాల గంగయ్య పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం: మండలంలోని ముడుమాల పంచాయతీ కేశాపురంలో ఆదివారం దేవర నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యా దవ్, మాజీ డీసీసీ చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ సి. వీరనారాయణరెడ్డి పాల్గొన్నారు. జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శీలం రామగురివి రెడ్డి, శీలం పెద్దిరెడ్డి ఇచ్చిన విందులో పాల్గొన్నారు.

ఖాజీపేట : ఆలయం దుంపలగట్టు అంకాళమ్మ జాతర ఉత్సవాలు మొదలయ్యాయి. ఆదివారం ఉదయం నుంచి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ మంచినీటి సదుపాయాలతో పాటు పోలీసు బం దోబస్తీ ఏర్పాటు చేశారు. అమ్మవారికి వైఎస్సార్ సీపీ నాయకుడు కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ


కాశినాయన : మండలంలోని ఉప్పలూరు సగిలేరు నదిపై బ్రిడ్జి నిర్మాణానికి ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రితీష్‌రెడ్డి భూమిపూజ చేశారు. రూ.9.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణా నికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరితగతిన బ్రిడ్జిని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఇంజినీరింగ్ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు


ప్రొద్దుటూరు కల్చరల్ : గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశా లలో ఆదివారం ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. బెం గళూరుకు చెందిన ప్రెసిడెన్సీ యూనివర్సిటీ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ జోషి మనోహర్, కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూర్, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూషా, కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బమ్మ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రేమతత్వాన్ని మేల్కొల్పిన ఏసుక్రీస్తు



కలసపాడు : గుడి ప్రదక్షిణ చేస్తున్న విశ్వాసులు



చాపాడులో ఊరేగింపుగా వెళ్తున్న క్రైస్తవులు



ప్రొద్దుటూరు కల్చరల్ : ఎస్పీజీ-2 చర్చిలో..

ప్రొద్దుటూరు కల్చరల్ : మానవుల్లో ప్రేమతత్వాన్ని మేల్కొల్పి మానవత్వం మూర్తీభవించిన మహనీ యులుగా మార్చేందుకు ఏసుక్రీస్తు భూలోకానికి నరావతారిగా వచ్చారని రెవరెండ్ కోలాటి రాజు పేర్కొన్నారు. స్థానిక గోకుల్ నగర్‌లోని ఎస్పీజీ చర్చి–2లో మట్టల ఆదివారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైబిల్ ప్రకారం క్రీస్తు జెరూ సలెంలోకి ప్రవేశించిన దినాన్ని మట్టల ఆదివారం గా జరుపుకొంటామన్నారు. అలాగే రామేశ్వరం సీఎస్ఐ చర్చిలో డివిజనల్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ జాకోబ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మట్టల ఆది వారం యొక్క విశిష్టతను వివరించారు. పట్టణంలో ఈత మట్టలను చేతపట్టుకుని క్రీస్తును స్తుతిస్తూ ర్యాలీ నిర్వహించారు.

### పరిపేతురు పరిపౌలు, ఆర్సీఎం చర్చిలలో..

కలసపాడు : స్థానిక పరిపేతురు పరిపౌలు (సీఎస్ ఐ), ఆర్సీఎం చర్చిలలో ఆదివారం ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు. గుడ్‌ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా పేర్కొంటారు. ఈ సందర్భంగా చర్చిల విచారణ గురువులు రెవ. ఎం.ఆనంద్‌బాబు, కొత్తపల్లెమ నోహర్ మాట్లాడుతూ ఏసు రాజులకు రాజుగా, సమాధానకర్త అయిన దేవుడుగా వచ్చి ఉన్నాడని భక్తులకు దైవసందేశం అందించారని తెలిపారు. అందరూ శాంతి, సమాధానం కలిగి ఏసు మార్గం లో జీవించాలని కోరారు. అనంతరం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తొలుత గురు వులు, భక్తులు ఈతమట్టలు పట్టుకుని చర్చి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో ఆశిష్‌గాబ్రి యేల్, బేబీసరోజ, శ్రీనివాస్‌పాల్, రవిక్రీస్తుదారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీస్తు మార్గంలో నడవాలి

రాజుపాళెం : ప్రతిఒక్కరూ క్రీస్తు మార్గంలో నడ వాలని ఫాస్టర్ సీమారాణి, అనిల్ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని క్రైస్తవులు ఆది వారం ఘనంగా మట్టల పండుగ (ఆదివారం) నిర్వ హించారు. సంఘ సభ్యులు, మహిళలు, పిల్లలు హోసన్న, హోసన్న అని పలుకుతూ కాలనీలోని వీధులలో తిరిగారు. అనంతరం చర్చిలో అందరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజుపాళెం ఎస్సీ కాల నీలోని చర్చిలో నాగలారం బాబు అక్కడకు వచ్చిన వారికి అన్నదానం, పిరుమాళ్ల ఏసయ్య మజ్జిగను ఏర్పాటు చేశారు.

మైదుకూరు : మైదుకూరులోని శాంతినగర్ సీఎస్ఐ చర్చిలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహిం చారు. శాంతినగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి చర్చి పాస్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మట్టల ఆది వారం ప్రాముఖ్యతను సంఘ సభ్యులు వివరిం చారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు.

### భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు

చాపాడు: మండల వ్యాప్తంగా దళిత క్రైస్తవులు ఆది వారం భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం ప్రార్థనలు జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆది వారం క్రైస్తవులు మట్టలు పట్టుకుని గ్రామంలోని తిరుగుతూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. మండలం లోని చాపాడు, అల్లాడుపల్లె, పల్లవోలు, రాజుపా ళెం, చియ్యపాడు, అన్నవరం, మడూరు, మొద్రాయిపల్లె, అనంతపురం, ఎస్.ఓబాయపల్లె, చిన్నగురువలూరు, కేతవరం గ్రామాలలోని సీఎస్ఐ చర్చిలలో మట్టల ఆదివారం పురస్కరిం చుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.